క్లుప్తంగా

పీడీఎస్ బియ్యం పట్టివేత

తిరుమలగిరి : తిరుమలగిరి మండల కేంద్రంలో సూర్యాపేట–జనగాము జాతీయ రహదారిపై వశిష్ట పాఠశాల సమీపంలో స్థానిక పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా టాటాఏస్ వాహనంలో సోమవారం 24 క్వింటాల పీడీఎస్ బియ్యం పట్టుబడింది. ఆ బియ్యాన్ని స్వాధీన చేసుకొని సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సత్యనారాయణగౌడ్ తెలిపారు. ప్రభుత్వ చౌకధరల దుకాణాల ద్వారా సరఫరా అయ్యే బియ్యాన్ని అమ్మినా, కొనుగోలు చేసినా కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

డిక్షనరీల పంపిణీ



డిక్షనరీలు అందజేస్తున్న డాక్టర్ సుమన

సూర్యాపేట రూరల్ : పిల్లలమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగిరెడ్డి సుదర్శన్‌రెడ్డి కూతురు డాక్టర్ సుమన, అల్లుడు బత్తి జేజల్ రెడ్డి, మనుమడు ప్రకేత్, మనుమరాలు ప్రసీతలు ఇంగ్లిష్ డిక్షనరీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సుమన మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా నాయకుడు లక్ష్మీకాంత్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ఎస్. నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

స్పీకర్‌ను కలిసిన ఆలకుంట్ల బాలక్రిష్ణ

నాగారం : తెలంగాణ రాష్ట్ర శాసన సభ అధ్యక్షుడు గడ్డం ప్రసాద్‌ను ఫణిగిరి గ్రామానికి చెందిన ఐఎన్‌టీయూసీ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఆలకుంట్ల బాలకృష్ణ సోమవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వన మహోత్సవం

నూతనకల్ : మొక్కలను పెంచడం ప్రతి వ్యక్తి బాధ్యతగా భావించాలని ఎంపీడీఓ సునీత అన్నారు. సోమవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి కీసర అశ్రితారెడ్డి, ఎంపీఓ శశికళ, ఏపీఓ శ్రీరాములు, పంచాయతీ కార్యదర్శి శర్మ, ఫీల్డ్ అసిస్టెంట్ లింగయ్య, శంభయ్య తదితరులు పాల్గొన్నారు.

పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నర్సమ్మ



ఆత్మకూర్(ఎస్) : ప్రగతిశీల మహిళా సంఘం(పీఓడబ్ల్యూ) సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా తుమ్మలపెన్‌పహాడ్ గ్రామానికి చెందిన కంచర్ల నర్సమ్మ ఎంపికయ్యారు. ఆదివారం కోదాడ పట్టణ కేంద్రంలోని లాల్ బంగ్లాలో జరిగిన మహాసభలో ఆమెను రెండోసారి ఎంపికచేశారు. గ్రామస్థాయి నుంచి మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై నర్సమ్మ పోరాటాలు చేస్తున్నారు.

విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి

నాగారం : అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుడు పేరాల గోపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థలపైన పర్యవేక్షణ లేక విద్యార్థులపై లైంగిక దాడులు జరుగుతున్నాయని తెలిపారు. విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ



ప్లేట్లను పంపిణీ చేస్తున్న హెచ్‌ఎం శ్రీనివాస్

తిరుమలగిరి : సూర్యాపేట మండలానికి చెందిన వరుణ్ ఫర్నిచర్ యజమాని పైడిమర్రి కేశవులు తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వంద మంది విద్యార్థులకు సోమవారం మధ్యాహ్న భోజనం ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు దామర శ్రీనివాస్, ఉపాధ్యాయులు సోమయ్య, వెంకన్న, బోసు బాబు, ఉపేంద్ర, భిక్షపతి, దుర్గాప్రసాద్, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

తుంగతుర్తి : గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కమిటీ సభ్యుడు పేర్ల నాగయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సన్న, పేరుమళ్ల భాస్కర్, కొండగడ్డుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి వరం



భానుపురి : లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్



ఆత్మకూర్ (ఎస్) : కల్యాణ లక్ష్మి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి

● మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి

భానుపురి : పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌లు గొప్ప వరం అని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్, మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, వైస్‌చైర్మన్ కిశోర్‌లతో కలిసి సూర్యాపేట మున్సిపాలిటీ, రూరల్ మండలానికి చెందిన 166మంది, చివ్వెంల మండలానికి చెందిన 92మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ్‌రావు, తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

సూర్యాపేట రూరల్ : కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న జనగామ క్రాస్ రోడ్డులోని మన్నెం సదాశివరెడ్డిని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సోమవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. అదే విధంగా జనగామ క్రాస్ రోడ్డులో బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు, సూర్యాపేట సామిల్లర్స్ అండ్ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంక్షేమ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు తాడోజు సలేంద్రచారి తల్లి తాడోజు కనకమ్మ ఇటీవల మృతి చెందగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు, బీఆర్‌ఎస్ నాయకులు గోపగాని వెంకటనారాయణగౌడ్, నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, గండూరి ప్రకాష్ పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : ఆడపిల్ల పెళ్లికి ఆర్థికసాయం అందించాలనే ఆలోచన మాజీ సీఎం కేసీఆర్‌దే అని ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో 87 మంది లబ్ధిదారులకు రూ.87,10,092 చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వేణు మాధవరావు, తహసీల్దార్ వినోద్ కుమార్, ఎంపీడీఓ ఎండీ హసీం, పీఏసీఎస్ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ హరిశ్చంద్ర ప్రసాద్, ఆర్ఐ రమేష్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : ఆడపిల్లల ఆత్మగౌరవం పెంచిన ఘనత కేసీఆర్‌దేనని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహేందర్ రెడ్డి, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ చైర్మన్లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, మాజీ ఎంపీపీ నెమ్మాది భిక్షం, మామిడి అంజయ్య, దొంగరి యుగేందర్, జీడి భిక్షం, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, మారిపెద్ది శ్రీనివాస్ పాల్గొన్నారు.

24న తిరుమలగిరి మున్సిపల్ కమిషనర్‌తో ఫోన్ ఇన్

మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్యలోపం ఉందా.. ఓపెన్ ప్లాట్లు, ఖాళీ స్థలాలు చెత్తాచెదారంతో నిండుకుపోయాయా.. డ్రెయినేజీలు, రోడ్లు సరిగా లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా, అయితే మీ సమస్యలపై నేరుగా మున్సిపల్ కమిషనర్‌కు తెలియజేయండి. మున్సిపల్ కమిషనర్‌తో ఈనెల 24వ తేదీన 'సాక్షి' ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహిస్తోంది.



రామదుర్గారెడ్డి, కమిషనర్

తేది. 24.07.2024 బుధవారం
సమయం : ఉదయం 11.00 నుంచి 12.00 గంటల వరకు

ఫోన్ చేయాల్సిన నంబర్ : **9440696063**

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

తిరుమలగిరి : కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకం వచ్చిన రైతులు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని తిరుమలగిరి వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024 జూలై 28 వరకు పట్టాదారు పాస్ పుస్తకం వచ్చిన రైతులు ఈ పథకానికి అర్హులని పేర్కొన్నారు. ఆగస్టు 4వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు ఫారంతోపాటు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు, రైతు పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్‌లను సమర్పించాలని సూచించారు.

ఆత్మకూర్(ఎస్) : కొత్తగా పట్టాదారు పాసుపుస్తకం వచ్చిన రైతులు, పట్టా పుస్తకం వచ్చి ఇంతకుముందు దరఖాస్తు చేసుకోని వారు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి దంతాల దివ్య అన్నారు. దరఖాస్తుకు ఆగస్టు 4వరకు అవకాశం ఉందని తెలిపారు.

నూతనకల్ : నూతనంగా పట్టాదారు పాస్‌పుస్తకం పొందిన రైతులు రైతుబీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మురళీబాబు కోరారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. పట్టా పాసుపుస్తకాలు పొంది 18 నుంచి 59 సంవత్సరాల్లోపు వయస్సు ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

పెన్‌పహాడ్ : కొత్తగా పట్టాదారు పాసుబుక్ వచ్చిన రైతులు రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కృష్ణసందీప్ తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం



22వ వార్డులోని మండుల బజారులో పూడిపోయిన మురుగు కాలువను పరిశీలిస్తున్న ఆర్డీఆర్

● మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి



జమ్మిగడ్డలో వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను పరిశీలిస్తున్న మాజీ మంత్రి దామోదర్ రెడ్డి

భానుపురి : సూర్యాపేటలో పదేళ్లుగా పరిష్కారానికి నోచుకోని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి తెలిపారు. సోమవారం మార్నింగ్ వాక్‌లో భాగంగా పట్టణంలోని 20, 21, 36 వార్డుల్లో పర్యటించారు. పుల్లారెడ్డి చెరువు బ్రిడ్జిని పరిశీలించారు. అక్కడికి నుంచి 7వ, 22వ వార్డుల్లో, రాజీవ్ నగర్ ప్రాంతంలో పర్యటించారు. ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను పరిశీలించారు. ఆయా వార్డుల్లో ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. 2నెలల పాటు సూర్యాపేట మున్సిపాలిటీపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కారం కాని ప్రతి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు. 22వ వార్డులో 11 కేవీ వైర్లు ప్రమాదకరంగా ఇళ్లపై నుంచి వెళ్తుండడంతో స్థానికుల విన్నపం మేరకు విద్యుత్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. జమ్మిగడ్డలోని ట్రీటమెంట్ ప్లాంట్‌ను పరి శీలించి నాలాలో మురుగు ఆగకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో కొప్పుల వేణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

యల్లయ్య మృతి ఉద్యమాలకు తీరని లోటు

ఆత్మకూర్(ఎస్) : పిడమర్తి యల్లయ్య మృతి సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీకి, రైతు ఉద్యమాలకు తీరనిలోటని న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని తుమ్మలపెన్‌పహాడ్ గ్రామానికి చెందిన న్యూడెమోక్రసీ సీనియర్ నాయకుడు పిడమర్తి యల్లయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా సోమవారం సంతాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మండారి డేవిడ్ కుమార్ మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాటం నుంచి నేటి వరకు జరిగిన అనేక పోరాటాల్లో యలయ్య పాల్గొన్నారని అన్నారు. పిట్టల లింగయ్య అధ్యక్షతన జరిగిన ఈ సంతాప సభలో న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడు అలుగుబెల్లి వెంకటరెడ్డి, పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కంచర్ల నర్సక్క, పీవైఎల్ జిల్లా కోశాధికారి బండి రవి, జర్నలిస్టు నాయిని మల్లయ్య, పిడమర్తి లింగయ్య, అరుణోదయ జిల్లా నాయకులు ఎర్ర ఉమేష్, బొల్లె వెంకన్న, సంఘం వీరయ్య, నాయిని నాగరాజు, సామ నర్సిరెడ్డి పాల్గొన్నారు.

రాయల చంద్రశేఖర్‌కు నివాళి



చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

సూర్యాపేట : రాయల చంద్రశేఖర్ మృతి మాస్ లైన్ పార్టీకి తీరని లోటని పార్టీకి సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అన్నారు. సోమవారం లెనిన్‌నగర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. రాయల చంద్రశేఖర్ కుటుంబం విప్లవాల కుటుంబం అని తెలిపారు. చంద్రశేఖర్ ఆశయాలతో, ఆలోచనలతో మాస్ లైన్ పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజాపోరాటాలను ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ నాయకులు కారింగుల వెంకన్న, పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, ఉపాధ్యక్షులు జయమ్మ, సహాయ కార్యదర్శి సూరం రేణుక, సయ్యద్, గులాం, పద్మ శంకరమ్మ, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉద్యోగులకు వీడ్కోలు



బదిలీపై వెళ్తున్న ఉద్యోగులకు వీడ్కోలు పలుకుతున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తదితరులు

సూర్యాపేట : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్లిన మున్సి పల్ సిబ్బందికి మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్, కార్యాలయ అధికారులు, సిబ్బంది వీడ్కోలు పలికారు. మున్సిపల్ రెవెన్యూ అధికారి జ్ఞానేశ్వరి, సీని యర్ అకౌంటెంట్ గజ్జి శ్రవణ్‌కుమార్‌లు మిర్యాలగూడెం మున్సిపల్ కార్యాలయానికి, సీనియర్ అసిస్టెంట్ గడుసు శివరాంరెడ్డి భువనగిరి మున్సిపల్ కార్యాలయానికి, సీనియర్ అసిస్టెంట్ సక్కుబాయి, సంగు మాధవి, జూనియర్ అసిస్టెంట్ ఎమ్‌డీ గౌసుద్దీన్, సారగండ్ల శ్రీనివాస్, కె. లలిత, బిల్ కలెక్టర్ శాంతమ్మ, అటెండర్లు పిడమర్తి ప్రసాద్, వసంతలు కోదాడ మున్సిపల్ కార్యాలయానికి, జూనియర్ అసిస్టెంట్ అజీముద్దీన్ తిరుమలగిరి మున్సిపాలిటీకి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా వారికి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో డీఈ సత్యారావు, ఏఈ సుమంత్, ఎస్ఎస్ఆర్ ప్రసాద్, ప్రభుకుమార్, ఇండ్ల మనోజ్, బూర సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ పరిశీలన

నాగారం : విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఎంపీడీఓ ధార శ్రీనివాస్ అన్నారు. సోమవారం పసునూర్ మోడల్ స్కూల్‌ను సందర్శించి మాట్లాడారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన షెడ్, వసతిగృహ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కుంట రమేష్‌కుమార్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, వనితారెడ్డి, ఎం.రమేష్, రాజేందర్, కార్తీక్, మానసవీణ, రాజ్ కుమార్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాలలో గ్రీవెన్స్‌డే

మద్దిరాల : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్‌డేను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ అమీన్‌సింగ్ అన్నారు. సోమవారం మద్దిరాల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌డేలో పాల్గొని మాట్లాడారు. ప్రజలు తమ సమస్యలను ఈ గ్రీవెన్స్‌డే ద్వారా పరి ష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యనారాయణ, ఏఓ వికాస్ పాటిల్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అఖిల్, ఏపీఎం మైసయ్య, అంగన్‌వాడీ సూపర్ వైజర్, తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



గోరెంట్లలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సామేల్

మద్దిరాల : పోలుమల్ల గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా నాయకుడు పాల్వాయి బాలయ్య చిన్న కుమారుడు పాల్వాయి అమర్‌నాథ్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. దీంతో ఎమ్మెల్యే మందుల సామేల్ సోమవారం మృతుడి చిత్రపటానికి నివాళులర్పించారు. అదే విధంగా గోరెంట్ల గ్రామానికి చెందిన షేక్ బాషా, కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు బద్దం సోమనర్సిరెడ్డి మాతృమూర్తి బద్దం లచ్చమ్మ అనారోగ్యంతో మృతి చెందగా వారి చిత్రపటానికి నివాళులర్పించారు. గోరెంట్ల గ్రామానికి చెందిన కొమ్ము భిక్షం తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందగా అతడి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయా కుటుంబాలకు రూ.5వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్, పచ్చిపాల సుమతి వెంకన్న, బాలయ్య, తాళ్లపెల్లి సురేష్‌గౌడ్, తాళ్లపెల్లి కంఠం, తాళ్లపెల్లి శ్రీనివాస్, సంగని విద్యాసాగర్, అంగిరేకుల రాంమూర్తి, మల్లారెడ్డి, గణేష్, మల్లేష్, పరుశరాములు ఉన్నారు.

9న ఢిల్లీలో మాదిగల మహాధర్నా



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

భానుపురి : ఆగస్టు 9న ఢిల్లీలో జరిగే మాదిగల మహా ధర్నాను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ పడిదల రవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరికంటి అంబేద్కర్ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కరపత్రం ఆవిష్కరించి మాటాడారు. కేంద్రంలోని బీజేపీ దశాబ్ద కాలం నుంచి ఎస్సీ వర్గీకరణ చెయ్యలేదన్నారు. ప్రధాని మోదీ ఓట్ల మీద చూపిన ప్రేమ, ఎస్సీ వర్గీకరణపై చూపలేదని తెలిపారు. మాదిగ, మాదిగ ఉపకులాల వర్గీకరణకు మళ్లీ కమిషన్ వేస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలనే డిమాండ్‌తో వివిధ రాష్ట్రాలు, జిల్లాల నుంచి చేపట్టే చలో ఢిల్లీ ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కనుక జానయ్య, చింత సైదులు, నాగరాజు, మురళి, భరత్, రాజేష్, వినోద్, కందుల పవన్, మహేందర్, గౌతమ్, సాయి, వెంకటేష్ పాల్గొన్నారు.

ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఫొటోగ్రాఫర్లు



అర్వపల్లిలో..

తిరుమలగిరి : ఈ నెల 26, 27, 28 తేదీలలో ముషీరాబాద్ కె.బి.ఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగే ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో షోను విజయవంతం చేయాలని స్థానిక ఫొటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు కోరారు. సోమవారం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫొటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కూకుట్ల లాలు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంగూరు యాదగిరి, అధ్యక్షుడు జలగం వేణు, జిల్లా కోశాధికారి బండారి లాలు, సీనియర్ ఫొటోగ్రాఫర్లు బి.కిష్టునాయక్, ఎస్.శ్రీనివాస్, మల్లేష్, శ్రీరాములు, సుధీర్, భాస్కర్, గంగాధర్, అశోక్ పాల్గొన్నారు.

అర్వపల్లి : హైదరాబాద్‌లో ఈ నెల 26, 27, 28 తేదీల్లో జరిగే ఫొటో ట్రేడ్ ఎక్స్‌పోను విజయవంతం చేయాలని ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కూకుట్ల లాలు అన్నారు. సోమవారం అర్వపల్లిలో ఆ సంఘం ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంగూరి యాదగిరి, జిల్లా కోశాధికారి బండారి లాలు, మండల అధ్యక్షుడు శిగ జాని, కోశాధికారి గొలుసుల జానయ్య, గౌరవ సలహాదారులు ముత్యాల బాలరాజు, పొన్నం వేణు, యల్లప్ప, నర్సింగ శోభన్, సురేష్, మహేష్, నాని పాల్గొన్నారు.

బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలని వినతి



తిరుమలగిరి తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు



తుంగతుర్తిలో..



నూతనకల్‌లో..



మద్దిరాలలో..

తిరుమలగిరి : బీసీ డిక్లరేషన్ హామీని అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య అన్నారు. సోమవారం బీజేపీ ఓబీసీ మోర్చా పిలుపు మేరకు తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు హన్మంతు యాదవ్, యాకవరెడ్డి, ఇమ్మడి వెంకటేశ్వర్లు, మూల వెంకట్‌రెడ్డి, అంజయ్య, మహేష్, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలని సోమవారం బీజేపీ బీసీ మోర్చా ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబు, గడ్డం ఉప్పలయ్య, ఉప్పుల లింగయ్య, రాఫీక్, నాగయ్య, వెంకన్న, కత్తుల నరేష్, పూసపెల్లి శ్రీనివాస్, బొంకూరి నవీన్, లింగస్వామి, మనోజ్, కాశయ్య పాల్గొన్నారు.

నూతనకల్ : బీసీ కుల గణన చేపట్టాలని బీజేపీ మండల అధ్యక్షుడు మద్ది సంజీవరెడ్డి కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని కోరుతూ సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో తహసీల్దార్ ఎం. శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, దేవిరెడ్డి వెంకట్ రెడ్డి, జక్కుల ఉప్పలయ్య, నెల్లుట్ల భరత్, ముత్యం వీరబాబు, బొమ్మకంటి రాంబాబు, శ్రీనివాస్, బద్దం వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : సీఎం రేవంత్‌రెడ్డి బీసీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు భూతం సాగర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అమీన్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు జలగం అచ్చయ్యగౌడ్, దుగ్యాల వెంకటేశ్వర్‌రావు, దన్యాల శంభయ్య నాయుడు, లింగయ్య, మహేష్ పాల్గొన్నారు.

ఘనంగా దాశరథి కృష్ణమాచార్యుల జయంతి



నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తుంగతుర్తి : మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మహాకవి దాశరథి కృష్ణమాచార్యుల జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య నివాళులర్పించారు. దాశరథి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుండగాని రాములుగౌడ్, గోపగాని శ్రీనివాస్‌గౌడ్, బొంకూరి శ్యామ్, లకావత్ యాకు నాయక్, తడకమళ్ల రవికుమార్, మల్లెపాక వెంకన్న, గునగంటి సంతోష్‌గౌడ్, కొండగడుపుల వెంకటేష్, బొజ్జ సాయికిరణ్, గోపగాని వెంకన్న పాల్గొన్నారు.

పంటల వివరాలు నమోదు

అర్వపల్లి : వానాకాలం సీజన్‌కు సంబంధించి రైతులు పంటల వివరాలను వ్యవసాయ సిబ్బంది వద్ద నమోదు చేసుకోవాలని తిమ్మాపురం క్లస్టర్ ఏఈఓ నేరెళ్ల సత్యం కోరారు. సోమవారం కొమ్మాలలో పంటల వివరాల నమోదును నిర్వహించారు. వివరాల నమోదు వల్ల పంటలను ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకోవడంతోపాటు ప్రభుత్వం కల్పించే పంటల బీమా వర్తిస్తుందని చెప్పారు.

ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయాలి



మాట్లాడుతున్న కంబాల శ్రీనివాస్

తిరుమలగిరి : ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయాలని రైతు సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ కోరారు. సోమవారం తిరుమలగిరిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతులకు సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు తక్షణమే ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వం రుణమాఫీ చేశామని చెబుతున్నా చాలా మందికి ఇంకా మాఫీ కాలేదని చెప్పారు. ప్రతి ఒక్కరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. వానా కాలం పంటలకు అందించాల్సిన రైతు భరోసాను వెంటనే ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, ఎల్లంల యాదగిరి, జంపాల శ్రీను, శ్రీకాంత్, యాదగిరి, ఫయాజ్, మల్లయ్య పాల్గొన్నారు.

ఇబ్బందులు కలిగించొద్దు

తిరుమలగిరి : రుణమాఫీ ప్రక్రియలో రైతులకు ఇబ్బందులు కలిగించొద్దని జీఎంపీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య కోరారు. సోమవారం వెలిశాలలో ఆయన మాట్లాడారు. రుణమాఫీ పేరుతో రైతులను బ్యాంకుల చుట్టూ తిప్పించుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా రుణమాఫీ ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు కడారు లింగయ్య, మూల సత్తయ్య, సోమయ్య, రాములు, మైసయ్య, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.